జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



ములుగులో మాట్లాడుతున్న ఇన్‌చార్జి సుధీర్ కుమార్, పక్కన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

భూపాలపల్లి గులాబీమయం

- **దీక్షా దివస్‌కు భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు**
- **పట్టణమంతా ఉద్యమ ఫ్లెక్సీల ఏర్పాటు**
- **పార్టీ జిల్లా కార్యాలయం వరకు భారీ ర్యాలీ**

కృష్ణకాలనీ, నవంబర్ 29 : దీక్షా దిదస్ నేపథ్యంలో శుక్రవారం భూపాలపల్లి పట్టణం గులాబీ రంగును పులుముకుంది. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఉద్యమ సారథి, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఛాయా చిత్రాలతో కూడిన ఫ్లెక్సీలను పట్టణమంతా ఏర్పాటు చేశారు. దీనికి తోడు గులాబీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే పార్టీ కార్యాలయ ప్రాంగణం మొత్తం ఉద్యమంలో అమరులైన వారి ఛాయాచిత్రాలు, కేసీఆర్ ఉద్యమ నేపథ్య ఫొటోలు ఏర్పాటు చేశారు. వాటిని మాజీ ఎమ్మెల్యే గండ్ర, మాజీ మంత్రి సత్యవతి, పార్టీ శ్రేణులు ఆసక్తిగా తిలకించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కళాకారులు కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డి దురాగతాలను ఎండగడుతూ పాటలు పాడుతుండగా బీఆర్ఎస్ శ్రేణులు గులాబీ కండువాలతో నృత్యాలు చేస్తూ ఊగిపోయారు. ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సైతం వారితో కలిసి నృత్యాలు చేశారు. దీంతో సభా ప్రాంగణమంతా బీఆర్ఎస్ శ్రేణులు నృత్యాలు, కేరింతలతో దద్దరిల్లింది.

ఉద్యమ నేపథ్యమంతా వీడియో వీక్షణ

సీఎం కేసీఆర్ 14 ఏళ్లు ఎన్నో ఒడిదొడుకులు, అవమానాలు, చీవాట్లు ఎదురైనా వాటన్నింటిని వీడియో ప్రదర్శించగా నేతలు, కార్యకర్తలు వీక్షించారు. ఈ క్రమంలో పలువురు కార్యకర్తలు కంటతడిపెట్టారు. రాష్ట్రం సాధించిన తర్వాత సీఎం పదవి చేపట్టి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సైతం వీడియోలో చూపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటారాణి సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు మేకల సంపత్‌కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, రూరల్ అధ్యక్షుడు పిన్ రెడ్డి రాజిరెడ్డి, అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజుగౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మాజీ ఎంపీపీ కల్లెపు రఘుపతిరావు, కౌన్సిలర్లు మేకల రజితా మల్లేశ్, బానోత్ రజితా జుమ్ములాల్, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, దార పూలమ్మ, ముంజంపల్లి మురళీధర్, జక్కం రవికుమార్, బద్ది సమ్మయ్య, మాజీ జడ్పీటీసీలు జోరుక సదయ్య, గొర్రె సాగర్, కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, పార్టీ నాయకులు మాడ హరీశ్ రెడ్డి, మండల విద్యాసాగర్‌రెడ్డి, బీబీ చారి, సింగనవేని చిరంజీవి, పోలవేణి ప్రసాద్, జాగరి అజయ్‌యాదవ్, పెద్దిరెడ్డి జనార్దన్‌రెడ్డి, శ్రీకాంత్ పటేల్, దుండ్రా కుమార్, ఎండీ కరీం, సుధాకర్, ఎన్ సతీశ్, బండారు రవి, పోలవేణి అశోక్, గడ్డం కుమార్‌రెడ్డి, పోలీసుల లక్ష్మీనర్సింహారావు, పూర్ణచంద్రారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కట్ల పూర్ణచందర్, అంకం రాజేందర్, కొలుగూరి రాజేశ్వర్‌రావు, మహేందర్, టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, నాయకులు నరేశ్, మధు, సదానందం, మహిళా నాయకులు తిరుపతమ్మ, భాగ్యలక్ష్మి, పద్మ, స్వప్న, హేమలత, భూపాలపల్లి నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీసీలు, అన్ని మండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

మంగపేట/ గోవిందరావుపేట, నవంబర్ 29 : ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో నిర్వహించిన దీక్షా దివస్‌కు పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మంగపేట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు శుక్రవారం వెళ్లారు. వారిలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, సీనియర్ నాయకులు పప్పు వెంకట్‌రెడ్డి, చిలకమర్రి రాజజేందర్, మలికంటి శంకర్, ఈదునూరి రవీందర్, చీకుర్తి సుధాకర్, నూతిలకంటి ముకుందం, శ్రీహరి, ప్రవీణ్ ఉన్నారు. అలాగే గోవిందరావుపేట మండలకేంద్రం నుంచి బీఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. వారిలో మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలి

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి. సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను ఇప్పటికే పల్లె ప్రజలు, రైతులు ఛీ కొడుతున్నారు. పింఛన్ పెంపు లేదు, మహిళలకు నెలకి రూ.2500 లేవు, రైతుబంధు , రైతు బీమా లేదు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి.

- రాజిరెడ్డి, శాయంపేట రైతు సంఘం మండల అధ్యక్షుడు

హత్యకు దారితీసిన అనుమానం

- **శ్రీకాంత్ హత్య నిందితుల అరెస్టు**
- **వివరాలు వెల్లడించిన డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి**

మహదేవపూర్, నవంబర్ 29 : తన భార్యతో ఫోన్‌లో చనువుగా మాటాడుతున్నాడనే అనుమానంతో యువకుడిని ఓ వ్యక్తి హత్య చేశాడు. మహదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామంలో మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కొమ్మెర గ్రామానికి చెందిన శ్రీకాంత్ (24) హత్యకు గురైన విషయం తెలిసిందే..ఇందుకు సంబంధించిన వివరాలను కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ రామచంద్రారావు, ఎస్సైలు చక్రపాణి, పవన్‌కుమార్‌తో కలిసి మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన పొన్నం శివకృష్ణగౌడ్ ఇంటర్ వరకు చదువుకొని గ్రామంలో వాటర్‌ప్లాంట్ నడుపుతూ జీవిస్తున్నాడు. ఇతనికి పెళ్లి అయి ఇద్దరు కుమారులున్నారు. అని భార్య వడ్డీలకు డబ్బులు ఇస్తుంటుంది. ఆమె తమ్ముడికి మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కొమ్మెర గ్రామానికి చెందిన ముత్యాల శ్రీకాంత్ ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. ఈ క్రమంలో శ్రీకాంత్‌కు డబ్బులు అవసరమవగా పవన్ తన అక్క వద్ద రూ.లక్ష అప్పుగా ఇప్పించాడు. డబ్బుల విషయమై పవన్ అక్క శ్రీకాంత్‌కు ఫోన్ చేసేది. ఆమె శివకృష్ణ భార్య, శ్రీకాంత్ మధ్య ఫోన్ సంభాషణలు చూసి అనుమానం పెంచుకొని ఇద్దరిని హెచ్చరించాడు. మళ్ల డబ్బుల విషయమై ఇద్దరూ ఫోన్ మాట్లాడడం గమనించిన శివకృష్ణ ఎంత చెప్పినా వినడంలేదని, ఎలాగైనా శ్రీకాంత్‌ను చంపాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో శ్రీకాంత్ గ్రామానికి చెందిన కురుమ సాయితో పరిచయం పెంచుకొని తన బాధను చెప్పుకున్నాడు. శ్రీకాంత్‌ను చంపేదుకు సహకారం కావాలని, ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని కోరాడు. శ్రీకాంత్ ఇంటిని శివకృష్ణకు కురుమ సాయి చూపించాడు. ఇదే క్రమంలో శివకృష్ణ తన గ్రామస్తుడు, చిన్ననాటి మిత్రుడైన ఎండీ ఫయాజ్‌కు విషయం తెలిపి శ్రీకాంత్‌ను చంపేందుకు సహకరించాలని కోరాడు. ఇందుకు అతను ఒప్పుకున్నాడు. పథకం ప్రకారం ఈ నెల 27న శ్రీకాంత్ చంద్రుపల్లి గ్రామంలో ఉన్నాడని తెలుకొని శివకృష్ణ, ఎండీ ఫయాజ్ పల్సర్ బైక్‌పై గ్రామానికి చేరుకున్నారు. శ్రీకాంత్ కారులో ఉండడం గమనించి బైకును కారుకు కొంచెం ముందు ఆపి వెంటనే అతని బయటకు లాగి కొడుతుండగా, ముందుగానే వారి వెంట తెచ్చుకున్న కత్తిని ఫయాజ్ శివకృష్ణ చేతికి ఇచ్చాడు. అతను దానితో శ్రీకాంత్ చాతి, కడుపులో విచక్షణారహితంగా పొడవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. గ్రామస్తుల రాకను గమనించి నిందితులు అక్కడే బైక్ వదిలి పారిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు 29న నిందితులు పొన్నం శివకృష్ణ గౌడ్, ఎండీ ఫయాజ్, కురుమ సాయికిరణ్ ను అరెస్టు చేశారు. వారి వద్ద నుచి రక్తం బట్టలు, హెల్మెట్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.

భూపాలపల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ

ఉద్యమకాలం నాటి ఫొటోలను తిలకిస్తున్న సత్యవతి, గండ్ర

ములుగులో దీక్షా దివస్ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

మంగపేట : ములుగుకు తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు

గోవిందరావుపేట : దీక్షా దివస్‌కు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాడిగేదెల యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి : కలెక్టర్

కృష్ణకాలనీ, నవంబర్ 29 : పాడి గేదెల యూనిట్లు వచ్చే నెల 10 వరకు గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ డీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. జిల్లాలో 80 వేలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, ఇంకా ఎవరైనా లేకపోతే గుర్తించి సభ్యులుగా చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో 15 అంశాల్లో వ్యాపారాల నిర్వహణకు అవకాశం ఉందన్నారు. వచ్చే నెల 5న శిల్పారామంలో జరుగనున్న ఎగ్జిబిషన్‌లో జిల్లాకు 2 స్టాళ్లు కేటాయించారని, ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశామని మరికొన్ని ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. డీఆర్డీఏ ద్వారా 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగిన పనులకు సంబంధించిన దృవీకరణలు పంపాలని, ఆలస్యం కావడం వల్ల నిధులు చెల్లింపునకు జాప్యం అవుతున్నతని చెప్పారు. అనంతరం మొరంచపల్లిలో మహిళా శక్తి క్యాంటిన్ నిర్వహిస్తున్న మోకిడి రమ, దయ్యాల పద్మతో కలెక్టర్ ముఖాముఖి అయ్యారు. అలాగే ఐటీవోసీ కార్యాలయ ఆవరణలో మహిళా సమాఖ్యలు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంటీన్ లో అల్పాహారం చేసి నగదు చెల్లించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు అజ్మీరా విజయను వ్యాపారం ఎలా ఉందని ఆరా తీవారు. వ్యాపారాభివృద్ధికి ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి, అలాగే ఇతర కార్యక్రమాలు జరిగే సందర్భంగా కార్యాలయం ఎదుట స్టాల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీవో నరేశ్, ఎల్డీఎం తిరుపతి, డీపీఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈవో రాజేందర్, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

ములుగు మార్చురీలో మృతదేహం

ములుగు, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : గుర్తు తెలియని మృతదేహం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో లభ్యమైంది. వివరాలిలా ఉన్నాయి.. ములుగు మండలం మహ్మద్‌గౌస్‌పల్లి నుంచి రేలకుంట వెళ్లే దారిలో మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది. కాగా, శుక్రవారం మృతదేహం ములుగు ప్రభుత్వ దవాఖానలోని మార్చురీ రూమ్‌లో కనిపించింది. ఈ విషయమై వైద్యుడు, సిబ్బందిని వివరాలు అడుగగా తెలియజేయదు. దీంతో ఎస్సైని సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. ములుగు పోలీస్‌స్టేషన్ నంబర్‌కు సంప్రదించగా మృతి చెందిన విషయం వాస్తవమేనని, రేలకుంట వద్ద ప్రమాదం జరిగింది ఒకరు మృతి చెందారని, ఎంజీఎం నుంచి ప్రైవేట్ దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు. మృతదేహాన్ని ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు అడుగగా అటు పోలీసులు, ఇటు దవాఖాన సిబ్బంది తమ వద్ద లేవని చెప్పడం గమనార్హం.

ఆహార భద్రత నాణ్యతపై కమిటీల ఏర్పాటుకు ఉత్తర్వులు

కృష్ణకాలనీ, నవంబర్ 29 : జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాల తనిఖీకి జిల్లా, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తూ కలెక్టర్ రాహుల్‌శర్మ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆహార నాణ్యతలను నిర్ధారించడానికి టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి కమిటీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఉంటారన్నారు. కాటారం రెవెన్యూ డివిజన్‌కు రెవెన్యూ అదనపు కలెక్టర్ అధ్యక్షతన పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి, జిల్లా సహకార అధికారి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో కమిటీ వేసినట్లు తెలిపారు. మండల కమిటీలో మండల ప్రత్యేకాధికారి చైర్మన్‌గా ఉంటారని ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో ఉంటారని తెలిపారు.

పోలీసులు ప్రజలకు చేరువ కావాలి : ఎస్పీ కిరణ్‌ఖరే

గణపురం, నవంబర్ 29 : పోలీసులు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా విధులు నిర్వర్తించాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం ఆయన గణపురం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, విధుల నిర్వహణ, పరిష్కారం, కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు సంబంధించిన చర్యలను ఎస్సై అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు. మండలకేంద్రంలోని డీసీసీ బ్యాంక్‌లో సీసీ కెమెరాల పనితీరు, బ్యాంకుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, బ్యాంక్ అధికారులకు సూచనలు చేశారు. భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, చిట్యాల సీఐ మల్లేశ్, రేఖ అశోక్, సీసీ ఫసియుద్దీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

కృష్ణకాలనీ, నవంబర్ 29 : భూపాలపల్లి మండలం నేరేడుపల్లి అడవి పందులకు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి రైతు అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మేకల రవి (38) శుక్రవారం ఉదయం తన పొలం వద్దకు వెళ్లి పంటను పరిశీలిస్తున్నాడు. ఈ క్రమంలో పక్కన పొలానికి చెందిన వెంబడి సమ్మయ్య, వెంబడి శ్రీను అడవి పందుల నుంచి పంటను రక్షించుకునేందుకు విద్యుత్ తీగలను అమర్చారు. వాటిని గమనించని రవి తీగలకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేశ్‌కుమార్ తెలిపారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసితులకు పరిహారం

- **ఎకరాకు రూ.21నుంచి రూ.24 లక్షలు ఖరారు**
- **ఆర్డీవో మంగీలాల్**

మాట్లాడుతున్న ఆర్డీవో

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీదుగా వెళ్లే గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయే రైతులకు మెరుగైన పరిహారం అందిస్తున్నామని ఆర్డీవో మాలోత్ మంగీలాల్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విజయవాడ-నాగపూర్ హైవే (163జి) జిల్లా మీదుగా వెళ్తుందని, ఈక్రమంలో జిల్లాలో 25 కిలోమీటర్లలో 130 హెక్టార్లలో 14 గ్రామాలకు చెందిన 450 మంది రైతులు తమ భూములు కోల్పోతున్నారన్నారు. టేకుమట్ల మండలంలో 7 గ్రామాలు, చిట్యాల మండలంలో 3 గ్రామాలు, మొగుళ్లపల్లి మండలంలో 4 గ్రామాల రైతులు భూములు కోల్పోతున్నారని, అయితే రిజిష్ట్రేషన్ విలువను రివైజ్ చేయకపోవడం వల్ల జిల్లాలో రిజిష్ట్రేషన్ విలువ రూ.2 లక్షల లోపే ఉందన్నారు. దీంతో నిర్వాసితులకు భూసేకరణ అధికారి (ఆర్డీవో) లెవల్‌లో ఎకరానికి రూ.3.50 లక్షల నుంచి రూ.6.50 లక్షల వరకు మాత్రమే వస్తుందని, అవార్డు పాసైన రైతులు ఆర్డీవో పాస్ చేసి ఈ అమౌంట్ తీసుకుంటే హార్బిట్రేషన్ (మెరుగైన పరిహారం) కోసం దరఖాస్తు చేసుకునే వీలుందన్నారు. జిల్లాలోని 450 మంది గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితుల్లో 196 మంది ఆర్డీవో స్థాయిలో పరిహారం తీసుకుని హార్బిట్రేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీరికి కలెక్టర్ రెండు నోటీసులు ఇచ్చి 15 రోజుల్లోనే పరిహారం పెంచారని, వారి భూములను బట్టి రూ.21 లక్షల నుంచి రూ. 24 లక్షల వరకు ఖరారు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు ప్రొసిడింగ్‌లు ఇచ్చామని, త్వరలోనే అవార్డు పాస్ చేసి పరిహారం ఇస్తామన్నారు. మిగిలిన రైతులు సైతం ఆర్డీవో లెవల్‌లో పాస్ చేసిన డబ్బులు తీసుకుని హార్బిట్రేషన్ కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

రమేశ్ (ఫైల్)

టేకుమట్ల, నవంబర్ 29 : ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు కాల్వలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం. మొగుళ్లపల్లి మండలం వేములపల్లి (నర్సింగపూర్) గ్రామానికి చెందిన శనిగరపు రమేశ్ (45) టేకుమట్ల మండలం కుందనపెల్లి గ్రామానికి చెందిన బావ రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వచ్చాడు. అనంతరం తిరిగి ఇంటికి వెళ్తుండగా బండపల్లి- ఆరెపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారికి అనుకొని ఉన్న కాలువలో ప్రమాదవశాత్తు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై గోగికారి ప్రసాద్, ఏఎస్సై దాట్ల కుమారస్వామి అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని చిట్యాల సీహెచ్ సీకి తరలించారు.

రామప్ప టూరిజం సర్క్యూట్ కోసం రూ.73.74 కోట్ల నిధులు

వెంకటాపూర్, నవంబర్ 29 : మండలంలోని ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రామప్ప టూరిజం సర్క్యూట్ కోసం రూ.73.74 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆకుల నాగడేశ్వరావు మాట్లాడుతూ కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేసిన పీఎం మోదీ, పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్‌షెకావత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు విద్యార్థులు

ములుగురూరల్, నవంబర్ 29 : రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ములుగు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్మదబాయ్, కోచ్ మామిడిపెల్లి రమేశ్ తెలిపారు. శుక్రవారం ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. డిసెంబర్ 2,3 తేదీల్లో హనుమకొండలోని కేడీసీ పక్కన ఉన్న ప్రభుత్వ పాఠశాల మైదానంలో జరిగే హాల్ 68వ ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో లక్ష్మీప్రసన్న, బీ అక్షయ, కే కీర్తన, ఎస్ హర్షితలు పాల్గొనున్నట్లు తెలిపారు. విద్యార్థులతో పీడీ త్రివేణి, పీఈటీ శ్రీలత, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాండవుల గుట్టలను సందర్శించిన డీఎఫ్ఓ

రేగొండ, నంబర్ 29 : మండలంలోని తిరుమలగిరి శివారు పాండవుల గుట్టలు, బుగులోని వేంకటేశ్వరస్వామి గుట్టలను శుక్రవారం జిల్లా అటవీశాఖ అధికారి నవీన్‌రెడ్డి సందర్శించారు. చరిత్ర కలిగిన గుట్టలను పరిశీలించి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గుట్టల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆలయచైర్మన్ రెంటాల వెంకటస్వామి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, జనార్దన్, విజేందర్ ఉన్నారు.

కారు ఢీ కొని ఒకరికి గాయాలు

ఏటూరునాగారం, నవంబర్ 29 : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాన్ని కారు ఢీ కొనగా ఒకరు గాయపడిన ఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని మూడో వార్డుకు చెందిన రైతులు ఉట్నూరి కొంరయ్య, జయన్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న క్రమంలో కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లిలోని ఒక వ్యాపారికి చెందిన కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై ఉన్న కొంరయ్య, జయన్నలు కింద పడిపోయారు. కొంరయ్య చేయి విరిగింది. మండల కేంద్రంలో ప్రాథమిక చికిత్స నిర్వహించి హనుమకొండకు మెరుగైన వైద్యం కోసం తరలించారు.

గుండెపోటుతో సెక్షన్ అధికారి మృతి

తాడ్వాయి, నవంబర్ 29 : మండల కేంద్రానికి చెందిన ఫారెస్టు సెక్షన్ అధికారి వజ్జా లక్ష్మీనర్సయ్య(61) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. విధులకు వెళ్లిన ఆయన సాయంత్రం సమయంలో ఇంటికి వచ్చి ముఖం కడుక్కునేందుకు బాత్‌రూంలోకి వెళ్లాడు. ఈ క్రమంలో గుండెపోటు రావడంతో పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. లక్ష్మీనర్సయ్య మృతితో తాడ్వాయిలో విషాదచాయలు అలుముకున్నాయి.

చికిత్స పొందుతూ బాలుడు మృతి

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 29 : మండలకేంద్రంలోని శాంతినగర్‌కు చెందిన దేవిప్రసాద్(03) అనే బాలుడు ఆడుకుంటూ ఈ నెల 27న ఇంట్లో వేడి నీళ్లలో పడగా తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. కాగా, బాలుడు వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. బాలుడి మృతితో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు చేసిన రోదనలు అందరినీ కంటతడి పెట్టించాయి.

మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ మృతి

శ్రీనివాస్‌గౌడ్ (ఫైల్)

టేకుమట్ల, నవంబర్ 29 : టేకుమట్ల మాజీ సర్పంచ్ మాదారపు శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన 2001 నుంచి 2006 సమయంలో సర్పంచ్‌గా కొనసాగారు. శ్రీనివాస్ మృతి చెందిన విషయం తెలుసుకున్న నాయకులు, గ్రామస్తులు మృతదేహానికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

వివాహిత అదృశ్యం

కాటారం, నవంబర్ 29 : మండలంలోని గుమ్మళ్లపల్లి గ్రామానికి చెందిన వివాహిత రమ్య అదృశ్యమైనట్లు ఎస్సై అభినవ్ శుక్రవారం తెలిపారు. భర్త శ్రీకాంత్ తండ్రి ఇటీవల చనిపోగా రెండ్రోజుల క్రితం దశదిన కర్మ జరిగింది. కార్యక్రమం అనంతరం శ్రీకాంత్‌తో పా